GITAM
(DEEMED TO BE UNIVERSITY)
(Estd. u/s 3 of the UGC Act, 1956)
VISAKHAPATNAM ✵ HYDERABAD ✵ BENGALURU
NAAC accredited with A+ Grade

**గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం**
**విశాఖపట్నం**

# శ్రీలంక సహా పలు దేశాలలో ఉద్దానం తరహా కిడ్నీ సమస్యలు

## గీతం 'జిమ్సర్' లో నిపుణుల విశ్లేషణ

ఆంధ్రప్రదేశ్ లోని శ్రీకాకుళం జిల్లా ఉద్దానంలో ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్ర మూత్ర పిండాల వ్యాది సమస్య ప్రపంచంలోని శ్రీలంక సహా పలు దేశాలలో వెలుగు చూసిందని అయితే రోగుల ఆరోగ్య పరిస్థితిపై నిరంతర సమీక్ష, రక్షిత నీటి సరఫరా వంటి చర్యల ద్వారా ఆయా దేశాలలో వ్యాధి అదుపులోకి వచ్చిందని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (జిమ్సర్) లో బుధవారం తేది: 28-03-2018 న జరిగిన ఉన్నత స్థాయి నిపుణుల సమావేశంలో పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.

ఇండియన్ కౌన్సిల్ ఫర్ మెడికల్ రీసెర్చి (ఐసిఎమ్ఆర్) వైద్య నిపుణుడు డాక్టర్ ప్రదీప్ కౌర్, నిజాం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ నిపుణుడు (నిమ్స్) డాక్టర్ గంగాధర్, ఎన్టిఆర్ ఆరోగ్య వైద్య విశ్వ విద్యాలయం మాజీ వైస్-ఛాన్సలర్ డాక్టర్ రవిరాజు, శ్రీలంక ఆరోగ్య మంత్రిత్వ శాఖ అధికారులు డాక్టర్ తిలంగ రువాంప తిరణ, డాక్టర్ నాలికా గుణవర్ధన, లండన్ స్కూల్ ఆఫ్ హైజిన్ అండ్ ట్రాపికల్ మెడిసిన్ ఎపిడి మాలజీ ప్రొఫెసర్ నీల్ పీస్, జిమ్సర్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.పి.రావు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

నిమ్స్ వైద్య నిపుణుడు డాక్టర్ టి.గంగాధర్ మాట్లాడుతూ ఉద్దానం ప్రాంతంలోని ప్రజలు వినియోగించే తాగునీటిలో సిలికా అధిక మోతాదులో ఉన్నందున మూత్ర పిండాల సమస్య తీవ్రంగా ఉందన్నారు. అయితే దీనిపై లోతైన అధ్యయనాలు నిర్వహించాలని ముఖ్యంగా మూత్ర పిండాల సమస్యతో పాటు స్థానికులలో మధుమేహం, రక్తపోటు, రక్త నాళాలకు సంబంధించిన పరిశీలన జరగాలని అభిప్రాయపడ్డారు.

ఐసిఎమ్ఆర్ వైద్య నిపుణుడు డాక్టర్ ప్రభదీప్ కౌర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లోని శ్రీకాకుళం జిల్లాతో పాటు ప్రకాశం జిల్లాలో మూత్ర పిండాల సమస్య అధికంగా ఉందని దీనిపై జరిగే శాస్త్ర పరిశోధనలకు తాము సహకరిస్తామన్నారు.

శ్రీలంక ఆరోగ్య శాఖ విభాగం అధికారులు డాక్టర్ తిలంగ, డాక్టర్ నాలిక మాట్లాడుతూ ఉద్దానం ప్రాంతాలలో మూత్ర పిండాల వ్యాధిపై అధ్యయనం చేయడానికి సమాచార సేకరణ, నమూనాల విశ్లేషణ ఏ విధంగా జరగాలో వివరించారు. రక్షిత నీటి సరఫరా ద్వారా శ్రీలంకలోని సమస్యాత్మక ప్రాంతాలలో మూత్ర పిండాల వ్యాధి ఏ విధంగా అదుపులోకి వచ్చిందో వారు వివరించారు. శ్రీలంక ప్రభుత్వం, కొలంబో విశ్వవిద్యాలయం సంయుక్తంగా జరిపిన అధ్యయనాలను వారు తెలియజేశారు.

గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.పి.రావు మాట్లాడుతూ ప్రపంచంలోని ఇతర ప్రాంతాలలో తల ఎత్తిన కిడ్నీ సమస్యలకు ఉద్దానం సమస్యతో సరిపోల్లలేమన్నారు. శాస్త్రీయ మార్గంలో నిరంతరం వ్యాధిగ్రస్తులను అధ్యయనం చేయడం ద్వారా వ్యాధి మూలాన్ని గుర్తించాలన్నారు.

గీతం జిమ్సర్ విశిష్ఠ ప్రొఫెసర్గా, పరిశోధనా విభాగం సలహాదారుడిగా నియమితులైన ఎన్టిఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం మాజీ వైస్-ఛాన్సలర్ డాక్టర్ రవిరాజ్ నేతృత్వంలో ఉద్దానం మూత్ర పిండాల సమస్యను అధ్యయనం చేస్తూ, నిరంతరం రోగుల పరిస్థితిని నమోదు చేయాలని సమావేశంలో నిర్ణయించారు.

కాగా సమావేశంలో గీతం జిమ్సర్, ఆంధ్ర వైద్య కళాశాలల నుంచి దాదాపు 45 మంది వైద్య నిపుణులు పాల్గొని తమ అభిప్రాయం తెలియజేశారు.

**తేది: 28-3-2018,** **ఎన్.వి.నరసింహం**

**విశాఖపట్నం.** **పత్రికా సంబంధాల అధికారి**